క్లుప్తంగా

మహిళా సంఘాలకు పెరటి కోళ్లు పంపిణీ



పెరటికోళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రవీణ, అధికారులు

పలాస: మండల సమాఖ్య భవనం వద్ద 46 పెరటికోళ్ల యూనిట్లను పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. పెరటి కోళ్లు పెంచుతూ వాటి ద్వారా వచ్చిన ఆదాయంతో ఆర్థికంగా వృద్ధి చెందాలని చెప్పారు. వాటి గుడ్లను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఈ యూనిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎన్.రమేష్ నాయుడు, ఏపీఎం బి.మల్లేశ్వరరావు, మండల కోశాధికారి వరలక్ష్మి, సీసీలు రేణుక, నాగమ్మ, వెంకటేశ్వరరావు, కళ్యాణి పాల్గొన్నారు.

అంచనా బడ్జెట్‌కు ఆమోదం



మాట్లాడుతున్న ఎంపీడీఓ సూర్యనారాయణ

కవిటి: మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్ని క్రమబద్ధంగా అమలుచేయడానికి బడ్జెట్ దిక్సూచిగా నిలుస్తుందని కవిటి ఎంపీపీ కడియాల పద్మ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పాలక మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరానికి సవరణ బడ్జెట్, 2024–25 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ అంశాలను ఎంపీడీఓ పి.సూర్యనారాయణ సభలో చదివి వినిపించారు. సభ్యులు ఏకాభిప్రాయంతో ఆమోదం తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు మమేకం కావాలని ఎంపీపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో నృత్య ప్రదర్శనకు పయనం



స్వేచ్ఛా నృత్య తరంగిణి నాట్యకారులు

ఇచ్ఛాపురం: ఈ నెల 31న శ్రీశైలం మల్లికార్జునస్వామి క్షేత్రంలో నిర్వహించనున్న ధర్మపథకం(నిత్య కళారాధన) పీఠ సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రదర్శనకు స్వేచ్ఛా నృత్యతరంగిణి అకాడమీ నృత్యకారులకు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రదర్శన ఇచ్చేందుకు నృత్యకారులు పయనమైనట్లు అకాడమీ అధ్యక్షుడు గోవిందరావు తెలిపారు.

జాతీయ తైక్వాండో పోటీలకు తపస్వి



కోచ్‌తో తపస్వి

టెక్కలి: మధ్యప్రదేశ్‌లో ఈ నెల 31 నుంచి జరగనున్న జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో తైక్వాండో విభాగం నుంచి టెక్కలి క్రీడా వికాస కేంద్రానికి చెందిన మెండ తపస్వి ఎంపికైనట్లు కోచ్ ఎన్.శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్–14 విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరఫున తపస్వి పాల్గొంటారని పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

కంచిలి: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎంఈఓలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఆడిట్ మెంబర్ సుదర్శన్ బెహరా, అధ్యక్ష, కార్యదర్శులు మురళీనాయక్, ఎన్.రవి, గౌరవ అధ్యక్షుడు త్రినాథ్ సాహు, కోశాధికారి త్రినాథ్, ఎస్.వెంకటరావు, పి.పురుషోత్తం రెడ్డి, నిరంజన్, భాస్కర్ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

టెక్కలి రూరల్: స్థానిక తెంబూరు రోడ్డు కూడలి వద్ద శుక్రవారం టెక్కలి ఎస్ఐ–2 రమేష్‌బాబు సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతాయని, కుటుంబం రోడ్డున పడుతుందని చెప్పారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..!



టెక్కలి: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, టెక్కలి సర్పంచ్ గొండేల సుజాత

ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు పండగ వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా సచివాలయాల పరిధిలో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కవిటి: లండారిపుట్టుగలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



కాశీబుగ్గ: హైస్కూల్‌లో క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో బల్ల శ్రీనివాస్, ఎస్.సింహాచలం



ఇచ్ఛాపురం: కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వార్డు కౌన్సిలర్ పరపటి మంజులతా రెడ్డి



కోటబొమ్మాళి: కురుడు హైస్కూల్ మైదానంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు



కంచిలి: పెద్దశ్రీరాంపురం జడ్పీ హైస్కూల్‌లో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

విద్యార్థుల భవితకు బంగారుబాట



ఇచ్ఛాపురం: ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

కోటబొమ్మాళి : జర్జంగి హైస్కూల్‌లో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు ఆధ్వర్యంలో శుక్రవారం 35 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ఎంపీటీసీ అన్నెపు రామారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.శ్యామసుందరరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, నాయకులు పేడాడ వెంకటరావు, సింగుపురం వినోద్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విప్లవానికి నాంది పలికి విద్యార్థుల భవిష్యత్‌కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంగారు బాట వేశారని ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురుషోత్తపురం ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు, అధ్యాపక సిబ్బంది జి.శివప్రసాద్, వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, పట్టణాధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు

తాగునీటి సమస్య పరిష్కారం

కాశీబుగ్గ: మున్సిపాలిటీలోని 19వ వార్డులో అక్షర కళాశాల రోడ్డులో ఉన్న పవర్‌బోరుకు షార్ట్‌సర్క్యూట్ కారణంగా నీటిసరఫరా నిలిచిపోయింది. ప్యానెల్ బోర్డు కాలిపోవడంతో నీరు లేక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ శిష్టు బృందావతి సొంత నిధులు రూ.4500తో మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ పార్టీ అధికార ప్రతినిధి శిష్టు గోపి, నాయకులు దాసరి శంకరరావు, బగాది సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



పవర్ బోరు బాగు చేయించిన స్థానిక నాయకులు

ఫిజియోథెరపీతో సత్ఫలితాలు

కోటబొమ్మాళి: ప్రత్యేకావసరాల పిల్లలకు ఫిజియోథెరపీ చేయిస్తే సత్ఫలితాలు ఉంటాయని ఫిజియోథెరపిస్ట్ గేదెల కిరణ్‌కుమార్ అన్నారు. కోటబొమ్మాళికి చెందిన కిరణ్‌కుమార్ స్థానిక భవితకేంద్రంలో శుక్రవారం ఎంఈఓ–1, 2 ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్ సమక్షంలో ఫిజియోథెరపిస్ట్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం 12 మంది చిన్నారులకు ఫిజియోథెరపీ సేవలు అందించారు.

పిల్లలకు ఫిజియోథెరపీ చేస్తున్న కిరణ్‌కుమార్



రోడ్డు పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న పార్టీ నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: పల్లెల ప్రగతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. గరుడబద్ర పంచాయతీ టి.గడూరులో రోడ్డు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్యక్రమంలో సర్పంచ్ గూడ గిరిజ, పార్టీ నాయకులు గూడ ఈశ్వరరావు, సచివాలయ కన్వీనర్ ఏ.దానేష్, జి.భాస్కరరావు, ఆర్.భాస్కరరావు, ఎం.కూర్మారావు, ఎం.చందు, ఎం.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంఓకు అభినందనలు



డాక్టర్ కూన మోహనబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

కాశీబుగ్గ : పలాస కిడ్నీ పరిశోధన కేంద్రం రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్ఎంఓ)గా బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ కూన మోహనబాబును పలువురు ప్రముఖులు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైఎస్ఆర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పినకాన వాలీ, పార్టీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, చినంచల ఎంపీటీసీ బమ్మిడి దుర్యోధనరావు, ముఖ్యనాయకులు పినకాన ముకుందా, వాసుదేవరావు, సత్యం పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు

సంతబొమ్మాళి: మండలంలోని మహాత్మా జ్యోతిరావుపూలే సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణబాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఎంపీపీ మేరుగు రాజేశ్వరి శుక్రవారం ఏపీఎంజేపీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. కొద్ది రోజులుగా విద్యాబోధన, ఉపాధ్యాయుల గైర్హాజరుపై వస్తున్న ఫిర్యాదు మేరకు వైస్ ఎంపీపీ పొందల తులసమ్మతో కలిసి వెళ్లి పరిశీలించగా వారి నిర్లక్ష్యం వెలుగు చూసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. రిజిష్టర్‌లో సెలవు వివరాలు నమోదు చేయలేదన్నారు. విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి: మండలంలోని కుత్తుం గ్రామానికి చెందిన కీలు పరశురాం(70), మండపల్లి పంచాయతీ పరిధి బంజిరి నారాయణపురం గ్రామానికి చెందిన పండి రామారావులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయా కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనతోపాటు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, మాదిన ధనుంజయ, కీలు సత్యం ఉన్నారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు



అక్షింతలతో కేశుపురం భక్తులు

ఇచ్ఛాపురం రూరల్: హిందూ ధర్మ పరిరక్షణ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం కేశుపురంలో అయోధ్య రాముని అక్షింతాలను భక్తులు శోభాయాత్రగా ఊరేగించారు. ముందుగా ఈదుపురం కల్యాణ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామనామ సంకీర్తనల మధ్య ఇంటింటికి వెళ్లి అక్షింతలు, రాముని చిత్రపటం, ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 17వ వార్డు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద కొద్ది రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు దాతలు ఆర్థికసాయం అందిస్తున్నారు. శుక్రవారం యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బల్ల చిట్టిబాబు వారికి సంఘీభావం పలికి రూ.5 వేలు అందజేశారు. ఆయనతో పాటు సంఘ ప్రతినిధి బత్తిని ఓంకార్ ఉన్నారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం గ్రామానికి చెందిన నిరుపేద బచ్చు ముద్దమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు శుక్రవారం రూ.ఆరు వేల నగదు, నిత్యావసర సరుకుల అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సావాడ గణేష్, నీలాపు డాన్, పనపాన విస్సు, మద్ది త్రినాథ్, నీలాపు గోపి పాల్గొన్నారు.

ముద్దమ్మకు నగదు అందజేస్తున్న సభ్యులు



కొలిక్కివచ్చిన కాలువ సమస్య

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని మూడు రోడ్ల కూడలి వద్ద కాలువను మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు విస్తరణలో షాపును కోల్పోయిన ఓ కుటుంబం కోర్టును ఆశ్రయించడంతో పెద్దల సమక్షంలో సమస్య కొలిక్కితెచ్చారు. షాపును ఫుట్‌పాత్ వెనుక మిగిలిన ప్రాంతంలో పెట్టుకోవచ్చునని అవకాశం ఇవ్వడంతో పరస్పరం అంగీకరించారు. తక్షణమే కాలువ పనులు పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది జి.ఎం.ఎస్.అనిల్‌రాజు, వైఎస్సార్ సీపీ నేత వాయిలాపల్లి లక్ష్మణరావు, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.



కాశీబుగ్గలో కాలువను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్

ఐఏఎల్ వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

ఇచ్ఛాపురం: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) వార్షిక క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్, న్యాయవాదులు ఎస్.రమణయ్య, ఎ.సత్యనారాయణ, ఎం.సోమశేఖర్, ఎస్.ఎల్.నారాయణ, ఎం.రాబాబు, నాగరాజు పాత్రో, డి.కృష్ణమూర్తి, కె.ప్రసాద్, ఎస్.వి.ఎస్.రంగారావు, బి.జగ్గారావు, భగవాన్‌దాస్, పి.వరలక్ష్మి, ఎ.నారాయణ, కాశీప్రసాద్, సామంత్, వేణుగోపాల్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి పరేష్‌కుమార్ తదితరులు

నేడు కౌన్సిల్ సమావేశం

ఇచ్ఛాపురం: మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగే ఈ సమావేశానికి సభ్యులంతా విధిగా హాజరుకావాలని కోరారు.

పశువుల యూనిట్ల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు

కాశీబుగ్గ: యువకులు, రైతు కుటుంబీకులు, నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు, పశువుల యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు సబ్సిడీపై రుణాలు అందజేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖరం అన్నారు. పలాసలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ రైతులందరికీ పశు ఆరోగ్యకార్డులు పంపిణీ చేయాలని, పశువుల యూనిట్ల కోసం పీఎంకేసీసీ, పీఎంఈజీపీ, ఎస్ఎల్ఎం పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2 నుంచి నిర్వహించనున్న ఇన్‌కమింగ్ ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సాంకేతిక సెషన్ డాక్టర్ డి.లక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.శ్రీకాంత్, డాక్టర్ ఉమాభారతి, డాక్టర్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితునికి అండగా..

సోంపేట: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సకాలంలో రక్తం అందించేందుకు సోంపేట రోటరీ క్లబ్ కృషిచేస్తోందని క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు పేర్కొన్నారు. కవిటి మండలం వరక గ్రామానికి చెందిన తలసేమియా బాధితుడు బాబుకు రక్తం అవసరం కాగా గొండ్యాల పుట్టుగకు చెందిన బైరెడ్ల కృష్ణవేణి రక్తదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, విశ్వేష్, కాశీ సాహు, సిసింద్రీ, సభ్యులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న బైరెడ్ల కృష్ణవేణి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మందస: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు కోరారు. హరిపురంలో శుక్రవారం క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా కార్యదర్శి గున్న రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ బడిత్య, దాసరి ఈశ్వరరావు, పూర్వ జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు, శిష్టు సోమనాథ్, కె.సోమేశ్వరరావు, కె.మాధరావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

అవార్డు గ్రహీతకు సత్కారం



తిప్పన ధనుంజయరెడ్డిని సత్కరిస్తున్న గ్రామస్తులు

ఇచ్ఛాపురం రూరల్: జానపద రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు నంది అవార్డును అందుకున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కల్చరల్ వింగ్ జాయింట్ సెక్రటరీ తిప్పన ధనుంజయ రెడ్డిని సన్యాసిపుట్టుగ గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఉద్దానం కళాకారునిగా జానపద రంగంలో రాణిస్తూ జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, ఉప సర్పంచ్ నీలాపు గోపి, విశ్రాంతి హెచ్ఎం బాగ జయపతి, గ్రామపెద్ద మాసుపత్రి వీరాస్వామిరెడ్డి, నీలాపు చంద్రయ్య, చలపరాయి వినోద్, బోర చిన్నారావు, కర్జం వెంకటేష్, ఎం.ధనుంజరెడ్డి, సింహాచలం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతుడు బదల్ లంక

కంచిలి: మండలంలోని బూరగాం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఒడిషా రాష్ట్రం ఖుర్దా జిల్లా ఖండగిరికు చెందిన బదల్ లంక(20) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మృతునితోపాటు బైక్ వెనుక కూర్చున్న నిహార్ రంజన్ రౌత్ గాయాలపాలయ్యాడు. వీరు ఒడిషా పరిధిలో తమ స్వగ్రామం నుంచి బైక్‌పై మందస మండల పరిధిలో మహేంద్రగిరి వెళ్లి తిరిగివస్తుండగా ముందు వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేస్తూ డివైడర్‌ను ఢీకొన్నారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో సోంపేట సీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే బదల్ లంక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాయపడిన రౌత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచిలి ఎస్ఐ ఎస్.బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు తనిఖీ

ఇచ్ఛాపురం: రానున్న ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జి.ఆర్.రాధిక పోలీసులకు సూచించారు. శుక్రవారం రాత్రి ఇచ్ఛాపురం పట్టణ పోలీస్‌స్టేషన్, ఆంధ్ర ఒడిశా ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.